ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 224

సోమవారం 17 ఫిబ్రవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్



**నిజామాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా? అని సూటిగా ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎంపీ అర్వింద్ కుమార్ మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలలో ఎవరి వల్ల అధికంగా ఆదాయం వస్తుందో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితమైందని చెప్పారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్ శకం.. సైతం

## కేంద్రం నిధుల కేటాయింపుల్లో

# వివక్ష లేదు

**చర్చించేందుకు నేను సిద్ధం**
**బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అసాధ్యం**
**తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**జనగామ ఫిబ్రవరి 16 (రోమింగ్ న్యూస్)**

బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి రూ.10లక్షల కోట్లు ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు, నిధుల కేటాయింపుల్లో వివక్ష చూపుతోందన్న కాంగ్రెస్ నేతల విమర్శల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్డీఏ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి కేటాయింపు చేసిన నిధుల వివరాలను వెల్లడించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ విషయంపై చర్చకు కూడా తాను సిద్ధమన్నారు. అర్థం లేని వాదనలకు, విమర్శలకు కేంద్ర మంత్రి హోదాలో అందరికి నేను స్పందించలేనని అన్నారు. అయితే మీడియా ద్వారా వెల్లడిస్తున్న వివరాలకు నేను కట్టుబడి ఉన్నానని అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో, అదేవిధంగా జనగామలో నిర్వహించిన సమావేశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి

## వస్త్ర ఎగుమతులను

## 9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

ప్రపంచంలో టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆదివారం న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్- 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. ప్రపంచంలో 2లో



## శరవేగంగా మెట్రో పనులు

మార్చి నెలాఖరులోగా ప్రభుత్వానికి మూడు మెట్రో లైన్ల డీపీఆర్‌లు 2

## పెద్ద గట్టు జాతర



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్-విజయవాడ మధ్య రాకపోకలు చేసే వాహనదారులు సూర్యాపేట మీదుగా కాకుండా నల్లగొండ మీదుగా రాకపోకలు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి 2లో

## రాజీవ్ గాంధీ హిందువే కాదు

**కరీంనగర్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా 2లో



## నేడు రెండున్నర గంటలు గుట్ట గుడి బంద్

తిరుమంజనం కారణంగా దర్శనాలు నిలిపివేత



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం మధ్యాహ్నం తర్వాత రెండున్నర గంటల పాటు గుడిని బంద్ చేయనున్నారు. ఈ నెల 19 2లో

## కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నారు

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**



కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కృష్ణా బోర్డు నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహిం చారు. ఏపీ ఇష్టారాజ్యంగా, యథేచ్ఛగా కృష్ణా జలాలను తరలిస్తున్నా రేవంత్ రెడ్డి సర్కార్‌లో చలనం లేదని మండిపడ్డారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా గత మూడు నెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కృష్ణా జలాలను ఏపీ తరలిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే 646 టీఎంసీలను ఏపీ 2లో

## బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు

– మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కా దు అని మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తెలి పారు. యాదగిరిగుట్టలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పార్లమెంట్ లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కులగణన సర్వే 2లో



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 ఫిబ్రవరి 2025



## పెద్ద గట్టు జాతర- హైదరాబాద్ - విజయవాడ రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు

*మొదటి పేజీ తరువాయి*

ఆరు కిలోమీటర్ల దూరంలో దురాజ్‌పల్లిలో జాతర జరుగుతుంది. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు సుమారు 20 నుంచి 25 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ ఆంక్షలుజాతీయ రహదారి-65పై ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సూర్యాపేట ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు నేటి నుంచే అమల్లోకి వస్తాయన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లించనున్నారు. అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద మళ్లించి హుజూర్ నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్ కు మళ్లించనున్నారు.

## రాజీవ్ గాంధీ హిందువే కాదు

*మొదటి పేజీ తరువాయి*

అవుతాడని, రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడన్నారు. పర్షియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారన్నారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుందని కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదన్నారు. సోనియా గాంధీ ఇటలీ దేశానికి చెందిన క్రైస్తవురాలు అన్నారు. రాజీవ్ గాంధీ ముస్లిం మూలాలున్న పార్శీ మతస్తుడని, సోనియాగాంధీ క్రైస్తవురాలనారు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదన్నారు. కానీ మోదీ పక్కా ఇండియన్ అని, మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారన్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఆని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారన్నారు. బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు. ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నారు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయన్నారు. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయని, మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోందని, మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించిందని, అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలన్నారు. అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదన్నారు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదని, హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. మమ్ముల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదని, ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తామన్నారు.

## శరవేగంగా మెట్రో పనులు

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్లలో సర్వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరులోగా ఈ మార్గంలో ట్రాఫిక్ సర్వే, గ్రౌండ్ కెపాసిటీ పరీక్షలు పూర్తవుతాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. జేబీఎస్ - మేడ్చల్ (24 కి.మీ), జేబీఎస్ - శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్‌ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన వివిధ రకాల సర్వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా, డిపిఆర్‌ల తయారీకి ప్రత్యేకంగా మూడు రకాల అధ్యయనాలు (ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ స్టడీ) అవసరమవుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్, సమీర్‌పేట్ మెట్రో కారిడార్లు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ - ఫ్యూచర్ సిటీ రూట్‌తో సహా మూడు మెట్రో లైన్ల డీపీఆర్‌లను మార్చి నెలాఖరులోగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి సమర్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి రాగానే డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని వెల్లడించారు.

## కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు

*మొదటి పేజీ తరువాయి*

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు. కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు. కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్‌ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే కేసీఆర్ అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిలదీయడం ఎంటన్నారు. కాళేశ్వరంపై అధికారులను ప్రశ్నిస్తే కేసీఆర్ చెప్పినట్లే చేసామని చెబుతున్నారు. కేంద్రంలో 70 మందికి పైగా మంత్రులు ఉంటే.. అందులో 30 మందికి పైగా బీసీలే ఉన్నారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## వస్త్ర ఎగుమతులను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం

*మొదటి పేజీ తరువాయి*

టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్- 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. 2030 నాటికి వస్త్ర ఎగుమతలను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మోదీ స్పష్టం చేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2030 కంటే ముందు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది.



# పరీక్షల వేళాయె...!

- మార్చి, ఏప్రిల్ నెలల్లో వివిధ తరగతుల పబ్లిక్ పరీక్షలు
- పదోతరగతి నుంచి డిగ్రీ, పీజీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు
- ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిళ్లతో విద్యార్థుల్లో టెన్షన్

**జగిత్యాల - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

పరీక్షల సీజన్ వచ్చేసింది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను పరీక్షల ఫీవర్ వెంటాడుతోంది. మంచి మార్కుల సాధనకు విద్యార్థులు.. వారికి కావాల్సిన వసతుల కల్పనలో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. పదో తరగతి ఇంటర్‌మీడియట్, ఓపెన్‌స్కూల్, డిగ్రీ, వివిధ పీజీ ప్రవేశపరీక్షలు మార్చి నెలలో ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల కోసం జిల్లాలో దాదాపు 70 వేల మంది పైబడి విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. పరీక్షల్లో అధిక మార్కులు సాధించాలన్న ఒత్తిడిలో విద్యార్థులు ఉండగా... ఇన్నాళ్లు చదివింది ఒకెత్తు ...ఈ పరీక్షలు ఒకెత్తూ...తమ పిల్లలు మంచి మార్కులు సాధించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్న ఆకాంక్ష తల్లిదండ్రుల్లో ఉంది. మరోవైపు విద్యార్థుల్లో అధిక మందికి మొబైల్ ఫోన్ వ్యసనంగా మారింది. పరీక్షల సమయంలో సోషల్ మీడియా కబుర్లతో కాలక్షేపం చేస్తే ఆ ప్రభావం పరీక్షలపై పడుతుందన్న సైకాలజిస్టుల హెచ్చరికలు తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇంటికి దూరం ఉంటూ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థుల విషయంలో మరింత ఎక్కువగా ఆలోచిస్తున్నారు. మరోవైపు పలువురు ప్రైవేటు యాజయాన్యాలు విద్యార్థులపై చదువు ఒత్తిడి పెంచుతున్నాయి. చదువులో ప్రతిభ చూపేవారిని మరింత రుద్దుతున్నారు. తమ కళాశాలకు పేరు రావాలన్న లక్ష్యంతో సామర్థ్యాలకు మించి ఒత్తిడి పెంచుతున్నారు. చదువులో ప్రతిభ చూపేవారిపై మరింత ఒత్తిడి తెస్తున్నారు. ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్న వైద్యుల హెచ్చరికలు అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులను కలవర పెడుతున్నాయి. - పరీక్షల సీజన్...మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 25వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు పూర్తి చేయడానికి అనుగుణంగా ఇంటర్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 21వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరపడానికి అనుగుణంగా ఎస్సెస్సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు సుమారు 40 వేల మంది విద్యార్థులు, పదో తరగతి పరీక్షలకు సుమారు 30 వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఇంటర్, పదోతరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. వీరితో పాటు డిగ్రీ, పీజీ, ఓపెన్ స్కూల్, పీజీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సైతం ప్రిపరేషన్‌పై దృష్టి సారించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపితే మేలు..- డాక్టర్ సాకేత్‌రెడ్డి, మానసిక వైద్యనిపుణుడు, జగిత్యాల

చదివిన సిలబస్ పరీక్షల్లో రాయగల సామర్థ్యం రావాలంటే మానసిక ప్రశాంతత, ఆరోగ్యంపై శ్రద్ధవహిస్తూ సులభంగా జీర్ణమయ్యే ఆహారం, తగినంత నిద్ర, నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పరీక్షలపై ఉన్న భయాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ప్రాణాయామం, మెడిటేషన్ చేయాలి. చదువు మధ్యలో స్వల్ప విరామం తీసుకోవాలి. నీరు, కొబ్బరినీరు, మజ్జిగ తాగడం మంచింది. పరీక్షకు వెళ్లే ముందు, పరీక్ష హాలులో మౌనంగా ఉండాలి. అవసరమైన పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ వారితో స్నేహపూర్వకంగా తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు మెలగాలి. చదువుతో పాటు రాయడం ప్రాక్టీస్ చేయాలి- తులసి ఆగమయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, జగిత్యాల జిల్లాపరీక్షల ప్రాక్టీస్‌లో భాగంగా చదవడంతో పాటు విద్యార్థి రాయడం చేయాలి. పబ్లిక్ పరీక్ష ముందు రోజు వరకు రాస్తున్న సాధారణ పరీక్షలను పబ్లిక్ పరీక్షగా భావిస్తూ ప్రాక్టిస్ చేయాలి. పరీక్షలో జవాబు పత్రాన్ని రాస్తున్నప్పుడు ఎటువంటి గాబరా పడకుండా ప్రశ్నాపత్రాన్ని నిశితంగా చదవాలి. ఆపై బాగా వచ్చే ప్రశ్నలను ముందుగా రాయాలి. మర్చిపోకూడదు. సమయం మిగిలితే ఛాయిస్‌తో కలిపి సమాధానాలను రాయాలి.

## కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నారు

*మొదటి పేజీ తరువాయి*

వినియోగించిందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ సర్కార్ నిలువరించడం లేదని మాజీ మంత్రి ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరి నదుల్లోని బొట్టుబొట్టునూ కాపాడి బీడు భూములను సైతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సస్యశ్యామలం చేశారని కేటీఆర్ కొనియాడారు. కానీ ఇప్పుడు ఏడాది కాలంలోనే పంటపొలాలను కాంగ్రెస్ ఎండబెట్టిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అలాంటిది వాటిని ఒక్కొక్కొటిగా రేవంత్ రెడ్డి సర్కార్ గంగలో కలుపుతోందని కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు.

రాబోయేది వేసవి కాలమని.. తాగు, సాగునీళ్లకు కష్టకాలమని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అన్నీ తెలిసినా రేవంత్ రెడ్డి మాత్రం గాలిమోటర్‌లో ఢిల్లీ ట్రిప్పులు కొడుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులకు అన్నదాతల గోస ఏం తెలుస్తుందని ధ్వజమెత్తారు. కేఆర్ఎంబీ పరిధిలోని త్రీమెన్ కమిటీ దిక్కులేదని.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జాగో రైతున్న జాగో.. జాగో తెలంగాణ జాగో.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు..

### వీళ్ల ప్లాన్ తెలిస్తే షాక్ అవుతారు..

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్ ప్రతినిధి**

నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. హైదరాబా ద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టు బడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకు వచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మొబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. వారి మాటలు నమ్మిన 6,979 మంది ఏకంగా రూ.1,700 కోట్ల డిపాజిట్లు చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. తమ నగదును ఎలాగైనా తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు.

## సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్

*మొదటి పేజీ తరువాయి*

ముగిసిందన్నారు. భారతదేశాన్ని కాషాయమయం చేయటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేయటం బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా

## బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు

*మొదటి పేజీ తరువాయి*

పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఓ కొత్త డ్రామాకు తెరలేపిందన్న ఆయన.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధమైన సంస్థలతో సర్వే చేపించి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చిల్లరగా ఉన్నాయని, ప్రపంచదేశాలు మోదీని ప్రశంసిస్తుంటే కాంగ్రెస్ కు మింగుడు పడడంలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంలు, భూదందాలు, లంచాలకు మారుపేరని, అసలు సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రి చేయలేదని, కానీ కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ.. సామాజిక న్యాయం పాటించి రాష్ట్రపతులను చేసిన ఘనత బీజేపీ సొంతమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయిందని, ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్న ఆయన.. త్వరలో జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూర్ అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, యాదగిరిగుట్ట పట్టణ కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు రెండున్నర గంటలు గుట్ట గుడి బంద్

*మొదటి పేజీ తరువాయి*

నుండి 23 వరకు ఆలయంలో నిర్వహించే మహాకుంభ సంప్రోక్షణ మహోత్సవాల కోసం.. సోమవారం ఆలయంలో తిరుమంజనం (ఆలయ శుద్ధి) కార్యక్రమం చేపట్టనున్నారు. ఇందుకోసం మధ్యాహ్నం ఒంటిగంట నుండి 3:30 గంటల వరకు.. దాదాపుగా రెండున్నర గంటల పాటు భక్తులకు స్వామివారి దర్శనాలు నిలిపివేయనున్నారు. ఆలయ శుద్ధి అనంతరం యథావిధిగా దర్శనాలు కొనసాగనున్నాయి.

## కేంద్రం నిధుల కేటాయింపుల్లో వివక్ష లేదు: కిషన్ రెడ్డి

*మొదటి పేజీ తరువాయి*

నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా ఊపడం జరిగిందన్నారు. అలాగే ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అసాధ్యం.. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు అసాధ్యమేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చేశారు. గతంలో నిర్వహించిన పలు సర్వేల్లో ఇనుము ముడి ఖనిజంలో నాణ్యత లేదని తేలిపోయిందని అన్నారు. అయితే ఇప్పుడున్న పలు స్టీల్ పరిశ్రమలు మూతపడుతున్న వేళ.. కొత్తగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం అన్నది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని అన్నారు. అయితే గతంలో బీఆర్ ఎస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని ఆ పార్టీ నేతలు మరిచిపోయినట్లుగా ఉన్నారు.. తామే సొంతంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని కేటీఆర్ చక్కలు గుద్దుకున్నారని, కానీ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఎందుకు ముందుకెళ్లలేకపోయారో చెప్పాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్బంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

బీజేపీకి సానుకూల ఫలితాలు..ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తోందని అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌పై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతునిస్తున్నారు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని కిషన్ రెడ్డి కొనియాడారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 ఫిబ్రవరి 2025





# యాదగిరీశా పాహిమాం... పాహిమాం!!



## యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం
## ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం
## సండే ఆలయ ఖజానాకు రూ. 44.14 లక్షల ఆదాయం









**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరిసింహస్వామి క్షేత్రానికి ఆదివారం భక్తులు క్యూ కట్టారు. సండే హాలిడే కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. రద్దీ కారణంగా స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొండ కింద, పైనా భక్తుల కోలాహలమే దర్శనమిచ్చింది. కల్యాణకట్ట, లక్ష్మీపుష్కరిణి, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారాయి. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవతో ముగిశాయి. భక్తులు జరిపించిన పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.44,14,051 ఆదాయం సమకూరింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.16,20,470, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.5.25 లక్షలు, వీఐపీ దర్శనాలతో రూ.7.50 లక్షలు, బ్రేక్ దర్శనాల ద్వారా రూ.1,78,400 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ ఆఫీసర్లు తెలిపారు

---

# టీచర్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

### భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

**సూర్యాపేట,రోమింగ్ న్యూస్:**
టీచర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని బిజెపి జాతీయ నాయకులు మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం అయిన సూర్యాపేట నియోజకవర్గంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఓట్లు అడిగారు వరంగల్ నల్గొండ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి నీతి, నిజాయితీ, అంకితభావం కలిగిన నాయకుడని అతని గెలిపించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సరస్వతీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులతో వారి సమస్యల పై ప్రసంగిస్తూ పెండింగ్ లో ఉన్న



డి.ఏ వెంటనే విడుదల చేయిస్తామని చెప్పారు. అంతే కాకుండా పిఆర్సి, రిటైర్డ్ ఉద్యోగు బకాయిలు, మెడికల్ బిల్లులను కూడా ఇప్పిస్తామని వివరించారు. జిపిఎఫ్ లోన్స్ రాకపోవడం



వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లాకు 7 కోట్ల బకాయిలు, వివిధ అన్ని రకాల సప్లమెంటరీ బిల్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. గతంలో భాషా పండితులు, మరియు పిఈటిలను అప్ గ్రేడ్ చేసిన పదోన్నతులు కల్పించకుండా' టీఎస్ హెచ్ఎం అప్ గ్రేడేషన్ బీ.ఈడీ ఉపాధ్యాయులకు సి పి ఎస్, ఓ పి ఎస్ అమలు కాకపోవడం వంటి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను దృష్టిలో ఉంచుకొని సరైన అభ్యర్థి, బీజేపీ అభ్యర్థికి ఓటు వెయ్యవలిసిందిగా కోరారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 ఫిబ్రవరి 2025





# లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ పిల్లలకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

“కిచెన్ వృధాను కంపోస్ట్‌గా మార్చి మట్టి తోటల అభివృద్ధికి పిల్లలను ప్రోత్సహిస్తున్న లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ -దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్”

**హైదరాబాద్, ఫిబ్రవరి16(రోమింగ్ న్యూస్):**

ప్రకృతి ప్రేమ, సుస్థిర వ్యవసాయం ప్రాముఖ్యతను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించేందుకు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ఎంతో విశేషంగా కృషి చేస్తోంది. కిచెన్ వ్యర్థాలను కంపోస్ట్ తయారీలో ఉపయోగించి, ఇంటి ఆవరణలో లేదా పైకప్పు తోటల రూపంలో సేంద్రీయ కూరగాయల తోటలు పెంచేలా పిల్లలను ప్రోత్సహిస్తోంది.పిల్లలకు చిన్న వయస్సులోనే వ్యవసాయంపై ఆసక్తి పెంచడం ఎందుకు అవసరం?4 ఏళ్ల నుంచే పిల్లలు నేర్చుకునే ఈ ప్రాక్టికల్ అనుభవం, భవిష్యత్తులో వారికి పెద్ద ప్రయోజనం కలిగిస్తుంది. కృత్రిమ ఎరువులు, రసాయనాలతో నిండిన ఆహార పదార్థాల వాడకం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో, సేంద్రీయ వ్యవసాయం ఒక్కటే ఆరోగ్యానికి మార్గం. అందుకే పిల్లలకు చిన్న వయస్సులోనే ప్రకృతితో మమేకమయ్యేలా చేసి, వ్యవసాయ పట్ల ఆసక్తిని పెంపొందించాలి.





లొటస్ లాప్ తల్లిదండ్రుల ప్రోత్సాహం – చిన్నారులతో కలిసి సేంద్రీయ తోటలు

స్కూల్ నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన వస్తోంది. పిల్లలు ఇంట్లో చిన్న తోటలను తల్లిదండ్రుల సహకారంతో పెంచుతూ, కంపోస్ట్ తయారు చేయడం, విత్తనాలు నాటడం, మొక్కలు పెంచడం, పండిన కూరగాయలను కుటుంబంతో పంచుకోవడం వంటి అనుభవాన్ని పొందుతున్నారు. ఇది వారికి పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారం వంటి అంశాలపై అవగాహన పెంచేలా సహాయపడుతోంది.

సేంద్రీయ వ్యవసాయం ప్రయోజనాలు పిల్లలు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు

– కంపోస్ట్ తయారీ: పిల్లలు స్వయంగా కిచెన్ వ్యర్థాలను ఉపయోగించి సేంద్రియ ఎరువులు తయారు చేయడం నేర్చుకుంటారు.

– నాటిన విత్తనాల సంరక్షణ: మొక్కల పెరుగుదలకు నీటి అవసరం, ఎరువుల శాస్త్రీయ వాడకం గురించి అవగాహన పెరుగుతుంది.

– తోట నిర్వహణ: మొక్కల పెరుగుదల పరిశీలిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుంటారు.

– స్వయం పెంచుకున్న ఆహారం: ఇంటి తోట నుంచి స్వచ్ఛమైన సేంద్రియ కూరగాయలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

– భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై అవగాహన: చిన్న వయస్సులోనే ప్రకృతిని ప్రేమించేలా చేయడం ద్వారా భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించగలుగుతాం.


స్కూల్ మద్దతుతో తల్లిదండ్రుల భాగస్వామ్యం

తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, పిల్లలతో కలిసి ఇంట్లో సేంద్రీయ తోటలు పెంచేందుకు స్కూల్ నుండి మార్గదర్శకత్వం అందిస్తున్నారు. పిల్లలకు సేంద్రీయ వ్యవసాయం, తోట సంరక్షణ, ప్రకృతి ప్రేమ వంటి విలువలను నేర్పించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతమైన మార్గంలో తీసుకెళ్లే శక్తి మన పిల్లల చేతుల్లో పెట్టవచ్చు.“సేంద్రీయ వ్యవసాయం %–% ఆరోగ్య భవిష్యత్తుకు బాట”లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులు సేంద్రీయ వ్యవసాయాన్ని మాత్రమే కాదు, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు కావడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా, ప్రతి పిల్లవాడికి ప్రకృతితో మమేకమయ్యే అవకాశం కల్పిద్దాం!

# ఘనంగా ఈటల పిఏ సునీల్ వివాహ వేడుకలు

## హాజరైన ఈటల రాజేందర్ రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్ గొట్టిపర్తి భాస్కర్ గౌడ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్







**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వ్యక్తిగత కార్యదర్శి సట్ల సునీల్ కుమార్ గౌడ్ పెళ్లి యాదగిరి గుట్టలో జరిగింది ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ నాయకులు ఈటల రాజేందర్ వివాహ మహోత్సవంలో పాల్గొని సునీల్ ను ఆశీర్వదించారు. అదే విధంగాగౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ కూడాహాజరై వధూవరులను ఆశీర్వదిం చారు. సీనియర్ జర్నలిస్టు, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రోమింగ్ న్యూస్ చీఫ్ ఎడిటర్గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, రాష్ట్ర నాయకులుహరీష్ గౌడ్, నవీన్ కూడా వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# గుట్ట బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**బహుమతులను పంపిణీ చేసిన ఎంఈఓ శరత్ యామిని**

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

యాదగిరిగుట్ట పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలిగా జి పృధ్విక, డీఈవోగా సిహెచ్ హర్షిత, ఎంఈఓ గా కే. వైష్ణవి కలెక్టర్గా పి మాళవిక, అడిషనల్ కలెక్టర్గా వై. అలేఖ్య, పీ జగదీశ్వరి, ఎమ్మెల్యేగా దివ్యశ్రీ, విద్యాశాఖ మంత్రిగా కే బాష్విని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎస్. వైష్ణవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల విద్యాధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. శరత్ యామిని ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె వివరించారు.ఉపాధ్యాయులు సిహెచ్. శ్రవణ్ కుమార్, ఎల్. రేణుక, టీ జ్యోతి, ఎం శంకరయ్య, పి. రాధిక, ఏం. బేబి రాణి, ఎస్ విజయ రాణి, ఎండి సయ్యద్ ఖాన్, బి. సుజాత తదితరులు పాల్గొన్నారు. ప్రతి సబ్జెక్టులో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంఈఓ కే. శరత్ యామిని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలి

## టి. ఎస్. జె. యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ వరంగల్ అధ్యక్షుడు మోహన్

**జనగామ,జనవరి:16 (రోమింగ్ న్యూస్)**

కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి ఎస్ జె యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్,యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు.ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టి. ఎస్. జె. యు. నాయకుల. ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి ఎక్రిడేటెడ్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాతిపాసులను నా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు.

ఈ కార్యక్రమంలో టి. ఎస్. జె. యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.








# జనగామలో తప్ప తాగి డ్రైవింగ్..

## రెండు ఘోర ప్రమాదాలు

**ఆర్టీసీ బస్సును ఢీకొని షాపుల్లోకి దూసుకెళ్లిన లారీ**

**సినిమా స్టంటును తలపిస్తూ తాగిన మత్తులో కారు బీభత్సం**

**పార్క్ చేసిన బైకులు ధ్వంసం, పలువురికి గాయాలు, ఒక మహిళ పరిస్థితి విషమం**

**జనగామ, ఫిబ్రవరి:16 (రోమింగ్ న్యూస్)**

జనగామలో పట్టపగలు మద్యం సేవించి తాగిన మత్తులో చిందులు వేస్తూ, మొబైల్ లో మాట్లాడుతూ పలువురు వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల జనగామ జిల్లాలో మద్యాన్ని సేవించి తాగిన మత్తులో వాహనాలు నడపడం వల్ల పలు ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు మరువకముందే ఆదివారం జనగామలో బీభత్సం సృష్టిస్తూ భయంకరంగా జరిగిన రెండు ఘోర ప్రమాదాలతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు వణికిపోతున్నారు.వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం జనగామ జిల్లా పాలకుర్తి ప్రధాన రహదారిలో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న లారీ డ్రైవర్ తన వేగాన్ని అదుపు చేసుకోలేక ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడం, ఆ తర్వాత పక్కనే ఉన్న షాపుల లోకి లారీ దూసుకెల్లడం నిమిషాల్లో జరిగిపోయింది. ఈ సంఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో పాటు షాపుల వద్ద ఉన్నవారు ఇతరులు పరువురు తీవ్రంగా గాయాలపాలు అయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రాత్రి వేళలో డ్రైవర్ కు సరిగ్గా నిద్ర ఉండకపోవడం, దానికి తోడు మద్యం సేవించడం, త్వరగా గమ్యాన్ని చేరుకోవాలని లక్ష్యం మరోవైపు, కండిషన్ లేని వాహనాలు ఇంకోవైపు ఇలా కారణాలు అనేకం కలవడంతో భయంకరమైన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి పాలకుర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారుఇదిలా ఉండగా మరోవైపు జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం సూర్యాపేట రోడ్లో బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూమ్ వద్ద సినిమా స్టంట్ ను తలపించే విధంగా జరిగిన ఘోర కారు ప్రమాదంలో రోడ్డు పక్కన పార్క్ చేసిన అనేక బైకులు ధ్వంసం కావడమే కాకుండా రోడ్డుపై వెళ్తున్న పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ సంఘటనలో బజాజ్ షోరూం లో పనిచేసే ఒక నిరుపేద మహిళ తలకు తీవ్రంగా గాయాలు జరిగినట్టు ఆమె పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. గాయాల పాలన వారిని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తీవ్ర గాయాలు అయిన వారిని వరంగల్కు తరలించినట్లు తెలుస్తుంది.

జనగామ లో జరిగిన ఘోరమైన ప్రమాదంలో కారును నడుపుతున్న వ్యక్తితో పాటు మిగతా ఇద్దరు మొత్తం ముగ్గురు కూడా యువకులని నాలుగో వ్యక్తి మైనర్ అని చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బజాజ్ షోరూం వద్ద జరిగిన బీభత్సం నుండి కారులో నుండి దిగిన యువకులు మద్యం మత్తులో ఉన్నారని, పైగా వారిని విచారిస్తున్న వారిపై దాడి కూడా చేశారని అక్కడి బాధితులు చెబుతున్నారు. కారు నడిపిన యువకులు జనగామ జిల్లా వారే అని, గాయపడిన వారు కూడా జనగామ వారే అని తెలుస్తుంది.ఏదేమైనా జనగామ జిల్లాలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా మైనర్లకు మద్యం విక్రయించకుండా బార్లలోకి అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# అమెరికా ఉత్పత్తులపై భారత్

# ఎంత సుంకం విధిస్తుందో మేమూ అంతే వేస్తాం

ప్రెసిడెంట్ ట్రంప్ ఎప్పుడూ మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) గురించి మాట్లాడుతుంటారు. మేం మా దేశంలో 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నాం. దాన్ని.. 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్' అనొచ్చు. రెండూ (మాగాంమిగా) కలిస్తే.. అది సౌభాగ్యానికి మెగా భాగస్వామ్యం అవుతుంది.'మీ ఇద్దరిలో బాగా బేరసారాలు చేయగలిగేది ఎవరు?' అని విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఆ విషయంలో మోదీనే తనకంటే చాలా మెరుగని, ఆయనకు అసలు పోటీయే లేదని ట్రంప్ చెప్పారు.భారత ప్రధాని నరేంద్రమోదీని గొప్ప మిత్రుడిగా అభివర్ణించినా.. ఆత్మీయ ఆలింగనాలు, సుదీర్ఘ కరచాలనాలతో ఆహ్వానించినా.. సుంకాల విషయంలో మాత్రం తగ్గేదే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పేశారు! 'కంటికి కన్ను.. పంటికి పన్ను' అన్న సామెత చందంగా.. తమ దేశ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించే దేశాలపై తామూ అధిక పన్నులు విధిస్తామని స్పష్టం చేశారు. "అది ఇండియా కానివ్వండి, మరే దేశమైనా కానివ్వండి.. మా ఉత్పత్తులపై తక్కువ సుంకాలు విధిస్తే మేమూ అలాగే విధిస్తాం. భారత్ ఎలా వసూలు చేస్తే.. మేమూ అలాగే వసూలు చేస్తాం" అని సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీ సాక్షిగా.. ఆయన పక్కనే నిలబడి.. సంయుక్త పత్రికా సమావేశంలో ఎలాంటి శషభిషలూ లేకుండా నిర్మొహమాటంగా ప్రకటించారు. తనకన్నా మోదీనే మెరుగైన బేరగాడని వ్యాఖ్యానించారు. త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు రెండు దేశాలూ ఎదురుచూస్తున్నాయన్న ట్రంప్.. అమెరికాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలు అన్యాయంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు.కాకపోతే.. భారతదేశంతో పోలిస్తే చైనా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్యసంబంధాలు చాలా క్లిష్టంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. భారత్‌తో తన తొలి హయాంలో జరిపిన చర్చల వల్ల సుంకాలు తగ్గలేదని.. అందుకే ఈసారి పరస్పర సుంకాల విధానాన్ని అనుసరించాలని నిర్ణయించినట్టు తెలిపారు. మోదీతో భేటీ కావడానికి కొన్ని గంటల ముందు ఆయన ఈ పరస్పర సుంకాలకు సంబంధించిన ఉత్తర్వుపై సంతకం చేశారు. ఆ సమయానికే.. స్పేస్‌ఎక్స్ చీఫ్ మస్క్ ప్రధాని మోదీతో భేటీ అయిన నేపథ్యంలో విలేకరులు ట్రంప్‌ను మస్క్-మోదీ భేటీ గురించి అడిగారు. అప్పుడు కూడా ట్రంప్ భారత్ అధిక సుంకాల గురించి ప్రస్తావించడం గమనార్హం. ఆ తర్వాత కొన్నిగంటలకు (భారత కాలమానం ప్రకారం శు క్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో) ప్రధాని మోదీ శ్వేతసౌధానికి చేరుకుని ట్రంప్‌ను కలిశారు. తన చిరకాల మిత్రుడైన మోదీకి ట్రంప్ ఆత్మీయ స్వాగతం పలికారు. సుదీర్ఘ కరచాలనం.. గాఢ ఆలింగనంతో ఓవల్ ఆఫీసులోకి తీసుకెళ్లారు. మోదీని గొప్ప స్నేహితుడిగా, అద్భుతమైన వ్యక్తిగా అభివర్ణిస్తూ.. తన సిబ్బందికి పరిచయం చేశారు. మళ్లీ మోదీవైపు తిరిగి.. "మేం మిమ్మల్ని మిస్ అయ్యాం.. చాలా మిస్ అయ్యాం" అన్నారు. మోదీ కూడా.. ట్రంప్‌ను మళ్లీ కలిసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోదీకి ట్రంప్ 'అవర్ జర్నీ టుగెదర్' పేరిట.. తమ ఇద్దరి ఫొటోలతో కూడిన పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. దానిపై "మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యు ఆర్ గ్రేట్ (మీరు చాలా గొప్ప)' అని రాసి సంతకం పెట్టారు. ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మోదీ అక్కడ పర్యటించినప్పటి ఫొటోలు, ట్రంప్ భారత్‌కు వచ్చినప్పుడు ఇక్కడ మోదీతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలూ అందులో ఉన్నాయి.కుశలప్రశ్నలు, పరస్పర పొగడ్తల అనంతరం.. ఇరువురు నేతలూ వాణిజ్యం, దౌత్యం, రక్షణ, ఇంధన భద్రత, హెచ్1బీ వీసాలు, వలస విధానం, కృత్రిమ మేధ, నవకల్పనలు, తదుపరి తరం టెక్నాలజీలు సహా పలు రంగాలకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఇరు దేశాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న పలు అంతర్జాతీయ అంశాలు కూడా వారి భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. అనంతరం వైట్‌హౌసలోని ఈస్ట్ రూమ్‌లో నిర్వహించిన 44 నిమిషాల సంయుక్త పత్రికా సమావేశంలో ఇద్దరు నేతలూ మాట్లాడారు. భేటీలో తాము తీసుకున్న పలు నిర్ణయాల గురించి వెల్లడిస్తూ సంయుక్త ప్రకటన చేశారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య 500 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా 'మిషన్ 500' ప్రకటించారు. 'యూఎస-ఇండియా 123 పౌర అణు ఒప్పందం' అమలుకు కట్టుబడి ఉన్నామని ఇరువురు నేతలూ వెల్లడించారు. అమెరికా, ఇండియాల మధ్య అంతరిక్ష రంగంలో సహకారానికి సంబంధించి 2025 మార్గదర్శిగా నిలవబోతో ందని.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తొలి భారతీయ వ్యోమగామిని పంపడానికి నాసా-ఇస్రో కలిసి పనిచేస్తాయని వెల్లడిం చారు. అంతరిక్ష పరిశోధనల్లో ఇరు దేశాలూ సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించు కున్నట్టు తెలిపారు. డిఫెన్స్, ఏఐ, క్వాంటమ్, బయోటెక్నాలజీ, స్పేస్ తదితర రంగాలకు సంబంధించి కీలకమైన, అత్యంత అధునాతన పరిజ్ఞానాలపై కలిసి పని చేసేలా.. 'ట్రాన్స్‌ఫార్మింగ్ ద రిలేషన్‌షిప యుటిలైజింగ్ స్ట్రాటజిక్ టెక్నాలజీ (ట్రస్ట్)' అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత సహకారాన్ని పెంపొందించుకోవాలనే నిర్ణయానికి వచ్చారు.భారత్ అధిక సుంకాలు విధిస్తే తామూ విధిస్తామంటూ సంయుక్త పత్రికా సమావేశంలో ట్రంప్ కుండబద్దలు కొడితే.. అదే వేదికపై, ట్రంప్ సాక్షిగా.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను తిరిగి తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉన్నదని మోదీ ప్రకటించారు.



అమెరికాతో భారత్‌కు 50 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉందని.. దాన్ని పూడ్చడానికి భారత్ అమెరికా నుంచి మరింతగా చమురు, గ్యాస్, మిలటరీ హార్డ్‌వేర్‌ను కొనుగోలు చేస్తుందని ట్రంప్ తెలిపారు. ఈమేరకు ప్రధాని మోదీ, తాను ఒక ఒప్పందానికి వచ్చామని.. దీనివల్ల భారత్‌కు అమెరికా నంబర్ వన్ ఆయిల్, గ్యాస్ సరఫరాదారుగా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడంతోపాటు, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను అనుమతిస్తూ న్యూఢిల్లీ ఇటీవల తీసుకున్న చర్యలను కొనియాడారు. ఇరు దేశాలూ రక్షణ భాగస్వామ్యాన్ని కూడా మరింత విస్తరించుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు.

అందులో భాగంగా ఈ ఏడాది నుంచి భారతదేశానికి రక్షణ ఉత్పత్తుల విక్రయాలను వందల కోట్ల డాలర్ల మేర పెంచ ుతామని.. అంతిమంగా ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్లను కూడా విక్రయి ంచేందుకు మార్గం సుగమం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే, మునుపెన్నడూ లేని విధంగా.. ప్రపంచవ్యాప్తంగా రాడికల్ ఇస్లామిక్ తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని ట్రంప్ ప్రకటించారు. ప్రపంచంలోని అత్యంత దుష్టులలో ఒకడు.. 2008 నవంబరు 26న ముంబైపై జరిగిన దాడి సూత్రధారుల్లో కీలక వ్యక్తి అయిన తహవ్వుర్ రాణాను భారత్‌కు తక్షణమే అప్పగించనున ్నట్టు ట్రంప్ వెల్లడించారు."అతడు చట్టం ముందు నిలబడడానికి ఇండియాకు వెళ్తున్నాడు" అని పేర్కొన్నారు. అంతేనా.. భారత్ నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు త్వరలో మరికొంతమందిని కూడా అప్పగిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇక.. పౌర-అణు ఇంధన రంగంలో కూడా ఇరు దేశాల మధ్య సానుకూల కదలిక వచ్చిందని.. అమెరికా అణు పరిజ్ఞానాన్ని భారత మార్కెట్లలోకి ఆహ్వానించేందుకు ఇండియా తన చట్టాలను సంస్కరిస్తోందని ప్రెసిడెంట్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్-చైనా సంబంధాలపై విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు.. ఇరు దేశాల మధ్య సరిహద్దు సంఘర్షణలను తాను గమనిస్తున్నట్టు చెప్పారు. అయితే, ఆ ఘర్షణను ఆపడానికి తాను ఏమైనా సాయం చేయగలిగితే ఆనందంగా చేస్తానన్నారు. చైనా, భారత్, అమెరికా, రష్యా కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నది తన కోరిక అని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భారత్-మధ్యప్రాచ్యం-యూర్ప ఆర్థిక కారిడార్ గురించి ప్రశ్నించగా.. చరిత్రలోనే అత్యంత గొప్ప వాణిజ్య మార్గాల్లో ఒకదాన్ని నిర్మించడానికి కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.ట్రంప్‌ను మరోసారి అమెరికా అధ్యక్షుడిగా శ్వేతసౌధంలో చూడడం ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు జాతీయ (అమెరికా) ప్రయోజనాలే ముఖ్యమని, ఆయన్నుంచి తాను నేర్చుకున్నది అదేనని కొనియాడారు. ట్రంప్‌లాగానే తాను కూడా భారత దేశ ప్రయోజనాలనే అన్నింటికన్నా ముఖ్యంగా భావిస్తానని పేర్కొన్నారు. రక్షణ రంగానికి సంబంధించి రెండు దేశాలూ వచ్చే దశాబ్దకాలంపాటు పరస్పర సహకారంతో పనిచేస్తాయని.. ఇరు దేశాల మధ్య సహకార సంబంధాలు మరింత మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ తొలివిడత పాలన సమయంతో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు వేగంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని.. అంటే 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న ఉమ్మడి లక్ష్యాన్ని పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈమేరకు ఇరుదేశాలకూ ప్రయోజనకరంగా ఉండే ఒప్పందాన్ని రూపొందించేందుకు ఇరు దేశాల యంత్రాంగాలూ కృషి చేస్తాయని తెలిపారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి తీసుకోవడానికి అంగీకరిస్తున్నట్టు చెప్పారు. అయితే.. అలా అక్రమంగా ఉంటున్నవారంతా సాధారణ కుటుంబాలకు చెందినవారేనని, వారందరికీ ఎన్నో కలలు ఉంటాయని.. కొందరి మాటలు విని తప్పుదోవన అమెరికాకు వచ్చి ఉంటారని మోదీ వివరించారు.అలా మానవ అక్రమ రవాణాకు పాల్పడే వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని.. అందుకు ఇరు దేశాలూ కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు (అమెరికా ఇప్పటికే అలా 104 మంది అక్రమ వలసదారులను భారత్‌కు పంపిన సంగతి తెలిసిందే. అలా పంపిస్తున్నవారికి సంకెళ్లు వేసి పంపించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. త్వరలో మరికొందరు భారతీయులను రెండు విమానాల్లో పంపేందుకు అమెరికా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో.. వారికి సంకెళ్లు వేసి పంపే విషయమై ట్రంప్-మోదీ మధ్య ఎలాంటి చర్చా జరిగినట్టు సమాచారం లేదు. సంయుక్త పత్రికా సమావేశంలో కూడా దీనిపై ఎవరూ ప్రశ్నించకపోవడం గమనార్హం). ఒక దేశంలో అక్రమంగా ప్రవేశించే వ్యక్తికి అక్కడ నివసించే హక్కు ఉండదని.. ఇది ప్రపంచంలో ఎవరికైనా వరిస్తుందని మోదీ స్పష్టం చేశారు.

అలాగే.. తహవ్వుర్ రాణాను భారత్‌కు అప్పగించాలనే నిర్ణయం తీసుకున్నందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భారత కోర్టులు అతడికి తగిన శిక్ష విధిస్తాయని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపే పరిష్కారమార్గాల దిశగా ట్రంప్ చేస్తున్న కృషికి తన మద్దతు ఉందని మోదీ పేర్కొన్నారు. "ఎందుకో.. ఈ యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోందని ప్రపంచం అనుకుంటోంది. కానీ, వాస్తవానికి భారతదేశం ఈ యుద్ధం విషయంలో 'శాంతి' వైపు ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై తాను ఇరు దేశాల నేతలనూ కలిసి మాట్లాడినట్టు చెప్పారు. గతంలో తాను పుతిన్‌ను కలిసినప్పుడు.. ఇది యుద్ధాల యుగం కాదని, సమస్యలకు పరిష్కారాలను యుద్ధరంగంలో కనుగొనలేమని.. చర్చల ద్వారానే శాంతి సాధ్యమని చెప్పినట్టు వెల్లడించారు. ఢిల్లీలో జరగనున్న క్వాడ్ నేతల సమావేశంలో ట్రంప్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి ఎదురుచూస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. 2020లో ట్రంప్ భారత పర్యటనను భారతీయులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారని పేర్కొన్నారు. "మీరు మళ్లీ వస్తారని వారంతా ఎదురుచూస్తున్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున నేను మిమ్మల్ని ఇండియాకు ఆహ్వానిస్తున్నా" అన్నారు.





# కోడి.. తిందామా..వద్దా..

## బర్డ్‌ఫ్లూ భయంతో ఆలోచిస్తున్న చికెన్ ప్రియులు-గిరాకీలు లేక వెలవెలబోతున్న దుకాణాలు

**హైదరాబాద్**

చికెన్ గిరాకీ లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. గత 15 రోజుల నుంచి కస్టమర్లు తగ్గడంతో దుకాణ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బర్డ్‌ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతుల నేపథ్యంలో వినియోగదారులు చికెన్ కొనడం తగ్గించారు. దీంతో యజమానులు తీవ్ర నష్టాలలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజువారీగా వందల కిలోల చికెన్ అమ్ముడుపోయేది. ప్రస్తుతం పదుల సంఖ్యలో కూడా వినియోగం లేకపోవడంతో దుకాణదారులు ఇబ్బందులు పడు తున్నారు. అసలు బర్డ్‌ఫ్లూ కోళ్లకు తాకిందా లేదా అనే విషయం నిర్ధారణ లేదు. కానీ వివిధ మాంధ్యమాలలో వస్తున్న వదం తులతో చికెన్ వాడకం తగ్గింది. ప్రతి రోజు దుకాణాలు తెరిచి ఉంచడమే కానీ గిరాకీ సరిగా ఉండడం లేదు. ఇలా అయితే దుకాణాలు నడుపడం కష్టమేనని పలువురు అం టున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్ హాఫీజ్‌పేట్ డివిజన్లలో పదిరోజుల నుంచి చికెన్ వాడకం తగ్గింది. వేలల్లో ప్రతి నెల దుకాణాల అద్దె కడుతున్నామని గిరాకీ లేకపోవడంతో అద్దె ఎలా చెల్లించాలని పులువురు అంటున్నారు. ఇలా అయితే తమ పొట్ట గడవడం కూడా కష్టంగానే మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 28 ఏళ్ల మీ సేవా కార్యక్రమాలకు అభినందనలు.. ఎంతో మందికి మేలు..

**హైదరాబాద్**

ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రస్ట్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. సమాజ సేవలో ముందంజలో నిలిచి అనేక రంగాల్లో పేదలు, విద్యార్థులు సహా పలువురికి మానవీయంగా సేవలు అందిస్తున్నందుకు మెచ్చుకున్నారు. అందిస్తోంది. ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ %ద% సాయం, సాధికారత %ద% జీవనోపాధి వంటి రంగాల్లో విస్తృతమైన సేవలను నిర్వహిస్తోంది. ఈ సేవల ద్వారా అనేక కుటుంబాలు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో సాయాన్ని కూడా పొందుతున్నాయి.విపత్తుల సమయంలో చేపట్టింది. ఈ క్రమంలో పేదలకు అండగా నిలిచి, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, వారి జీవనశైలిని మెరుగు పర్చేందుకు కృషి చేస్తుంది.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశయాలు.. ఇప్పటివరకు ఎన్టీఆర్ ట్రస్ట్ అనేక పేదరిక నివారణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవలు, పేదలకు

సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ (%చీ= ుతీబర్%) 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (%ఖజూ ఎఎ ఎష్టుఅ-ుతీఖఎఖఎబ ఖఅఎుబ%) ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ %ద% సాయం, సాధికారత %ద% జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.అనేక మందికి మేలుఎన్టీఆర్ ట్రస్ట్.. మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చటానికి, ఆయనే చూపించిన దారిలో సామాజిక సేవ చేస్తుందని కొనియాడారు చంద్రబాబు. సమాజంలో పేదరికాన్ని తగ్గించడంలో ఈ ట్రస్ట్ ఎంతో దోహదపడుతుందన్నారు. దీనికి తోడు మీరు చేస్తున్న సేవా కార్యకలాపాలు, సమాజంలో సద్గుణాలను పెంచి మరింత మందికి మేలు చేస్తాయని నమ్ముతున్నట్లు భావించారు. మీ సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తూ, మీరు చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతమైన మార్పులకి దారితీస్తాయన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు..ప్రస్తుతం ఎన్టీఆర్ ట్రస్ట్ పేదలకు ఆరోగ్య సమస్యలు, విద్య, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక రంగాల్లో సేవలు



ఎన్టీఆర్ ట్రస్ట్ వివిధ ప్రకృతి విపత్తుల సమయంలో కూడా స్పందించి, బాధితులను ఆదుకునే ప్రయత్నం చేసింది. వరదలు, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో అనేక మంది పేదలకు తక్షణ సహాయం అందించి, వారికి భరోసా కల్పించింది. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలు నేర్పడం, మహిళా సాధికారతను పెంచడం వంటి వివిధ కార్యక్రమాలు అండగా నిలిచే విధానాలు, సమాజంలో మార్పుకు దారితీసే కార్యక్రమాలు అమలు చేస్తుంది. దీంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సామాజిక సేవా రంగంలో 28 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆపన్నులకు, పేదలకు మరిన్ని సేవలను అందించాలని ట్రస్ట్ సంకల్పించింది.

# కంపెనీలను వదలని సైబర్ నేరగాళ్లు..



**హైదరాబాద్**

ఇప్పటి వరకు మనుషులను టార్గెట్ చేస్తూ మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల కన్ను ఇప్పుడు కంపెనీలపై పడింది. పకడ్బందీగా ప్లాన్ చేసి ఇంతో ఈజీగా నమ్మిస్తూ డబ్బులు వసూలు చూసి మోసాలకు పాల్పడుతుంటారు సైబర్ నేరగాళ్లు. అలాగే కొత్త కొత్త దారులు వెతుక్కుంటూ నేరాలకు పాల్పడుతుంటారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. సైబర్ నేరగాళ్ల మోసంతో కష్టపడి సంపాదించిన డబ్బులు మొత్తాన్ని క్షణాల్లోనే పోగొట్టుకుంటున్నారు బాధితులు. ఈ కేటుగాళ్ల ఉచ్చులో ఇప్పటికే అనేక మంది చిక్కుకున్నారు. ఎంతగానో అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఈజీగా సైబర్ నేరగాళ్ల ట్రాప్‌లో పడిపోతుంటారు కొందరు.

పోలీసులు సైబర్ నేరాల విషయంలో ఎన్ని మార్లు అవగాహన కల్పించినా.. పదే పదే మోసపోతూనే ఉన్నారు. తాజాగా వ్యక్తులనే కాదు.. ఏకంగా ఓ కంపెనీ కూడా సైబర్ నేరగాళ్ల గాలానికి చిక్కింది. నకిలీ ఈమెయిల్ ద్వారా కోట్లను కొల్లగొట్టారు కేటుగాళ్లు. ఎవరిది ఆ కంపెనీ.. ఏ విధంగా సైబర్ నేరగాళ్లు డబ్బులు కొట్టేశారో ఇప్పుడు చూద్దాం. నకిలీ ఈమెయిల్‌తో...ప్రముఖ మేఘా కంపెనీ సైబర్ నేరగాళ్ల మోసానికి బలైంది. నకిలీ ఈమెయిల్ ద్వారా దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు కొట్టేశారు సైబర్ నేరగాళ్లు. ఈ విషయాన్ని గుర్తించిన సదరు కంపెనీ... తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయించింది. సైబర్ మోసంపై మేఘా సంస్థ అకౌంట్ మేనేజర్ శ్రీహరి... సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఇదీ జరిగింది...మేఘా కంపెనీకి అవసరమైన ఎక్విమెంట్‌ను నెదర్లాండ్స్‌కు చెందిన కంపెనీకి ఆర్డర్స్ ఇచ్చారు. ఆ కంపెనీకి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లింపులు చేశారు. చెల్లింపుల తర్వాత ప్రతిసారి కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చేది. ఇక్కడే సైబర్ నేరగాళ్లు ఆ కంపెనీ లాగానే ఈ మెయిల్‌లో ఒక అక్షరం మార్చి మెయిల్ చేశారు. కొన్ని కారణాల వల్ల మీరు పంపించే అకౌంట్ పనిచేయడం లేదు. మరో అకౌంట్‌కు డబ్బులు చెల్లించాలంటూ మేఘా కంపెనీకి మెయిల్ పంపించారు. అది నిజమని నమ్మి దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు రెండు విడతలుగా చెల్లించారు కంపెనీ ప్రతినిధులు. అయితే అదే కంపెనీ నుంచి డబ్బులు చెల్లించలేదని మరో మెయిల్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన మేఘా కంపెనీ.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బిరుదులన్నీ వ్యక్తి పూజలే!



ఏటా రిపబ్లిక్ దినానికి, 'పద్మ ఎవార్డు'ల పేరుతో, నాలుగు రకాల బిరుదుల్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది. భారత రత్న, పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ. ఈ నాలుగు బిరుదుల వరసా చూస్తే, ప్రాచీన కాలంలో ఉండిన నాలుగు వర్ణాల వ్యవస్థ గుర్తుకు వస్తుంది. కానీ, భారత పాలకవర్గాలు రాసుకున్న 1950 నాటి రాజ్యాంగంలో, ప్రభుత్వం బిరుదులు ఇవ్వకూడదనే ఉంది. కానీ, 1954లో, ఈ బిరుదుల్ని అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిరుదులు రాజ్యాంగంలో రాసుకున్నదానికి విరుద్ధమైనవి కాబట్టి, వీటిని రద్దు చెయ్యాలని అప్పట్లో కొందరు కొన్ని రాష్ట్రాల హైకోర్టులకి వెళ్ళారు. చివరికి, ఐదుగురు జడ్జీల సుప్రీం కోర్టు ధర్మాసనం, "అవి బిరుదులు కావు, 'గౌరవ పురస్కారాలు' ('ఆనరరీ ఎవార్డ్స్'). కాబట్టి అవి రాజ్యాంగానికి విరుద్ధమైనవి కావు" అని తేల్చింది. బిరుదులు కాకపోతే, ఈ ఎవార్డులను పొందినవారిని, "భారత రత్న, ఫలానా", "పద్మ విభూషణ్, ఫలానా", "పద్మశ్రీ, ఫలానా" అని సభల్లోనూ, పత్రికల్లోనూ, సంబోధించడం ఎందుకు? ఆ పురస్కారాలు పొందిన కొందరు తమ లెటర్ హెడ్స్ లోనూ, తమ జీవిత విశేషాల్లోనూ ('బయోడేటా') ఆ ఎవార్డుల్ని చెప్పుకోవడం ఎందుకు? ఇతరులు చెబుతూ ఉంటే ఆనందిస్తూ కూచోడం ఎందుకు? కాబట్టి, గౌరవ పురస్కారాలైనా, బిరుదులైనా, రెండూ సారాంశంలో ఒకటే. ఒక రకంగా అవి పర్యాయపదాలే!

దేశంలో మనుషులందరూ సమానులే అని ఒక పక్క చెప్పుకుంటూనే, ఆ దేశంలోనే కొంతమందిని ఎక్కువ సమానులుగా బిరుదులు ఇవ్వడం ఏమిటి? ప్రభుత్వం ప్రకటించినా, తీసుకోవడం ఏమిటి? "అవును, మేము అందరితో సమానం కాము. మేము ప్రత్యేకం! మేము 'పద్మ' బిరుదాంకితులం! అల్లాటప్పాగాళ్ళం కాదు!" అని చెప్పుకోవడం కాదూ? ఏం? "ఎందుకీ గౌరవ పురస్కారాలూ? ఏముందీ? మాకు ఆయా రంగాల్లో పరిస్థితులూ, అవకాశాలూ కుదిరాయి. మాకు చేతనైన పనులు మేము చేశాము. అంతమాత్రాన, తోటి మనుషులనించీ, మమ్మల్ని విడగొట్టి గొప్ప చెయ్యడం ఏమిటి?" అనవద్దా? "నేను ఫలానా రంగంలో కృషి చేసినందుకు గుర్తింపుగా నాకు ఈ పురస్కారం లభించింది. ఇది నా రంగంలో కృషి చేస్తున్నవారందరికీ లభించిన పురస్కారంగా భావిస్తాను" అని ఒకరంటే, "ఇది నా జాతి (కులం) ప్రజలందరికీ దక్కిన గౌరవం" అని ఇంకొకరు అంటారు. అసలీ బిరుదులన్నీ, ఆ సమయానికి ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగానో, వ్యతిరేకత లేకుండానో ఉండేవారికే వస్తాయి. పైగా ఆ బిరుదుల కోసం స్వయంగా గానీ, మిత్రుల ద్వారా గానీ, సిఫార్సులూ, పైరవీలూ జరుగుతాయని ఎన్నో వింటాం!

ప్రభుత్వాలు బిరుదులిచ్చినట్టే, కొన్ని ప్రైవేటు సంస్థలు కూడా, ఒక వ్యక్తిని గొప్ప చెయ్యడానికి, కొన్ని బిరుదులిస్తూ ఉంటాయి. ఉదాహరణకి, సినిమా హీరోల విషయంలో: నట సామ్రాట్, నట రత్న, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మెగాస్టార్, పవర్ స్టార్, రెబెల్ స్టార్... ఇలా రకరకాల బిరుదులున్నాయి. అవన్నీ, ఆ హీరోలతో తీసిన సినిమాలను బాగా అమ్ముడయ్యే సరుకులుగా ప్రచారం చేసుకోవడానికి ఉపయోగించుకుంటారు. అలాగే, కవులకి కూడా కొన్ని రకాల బిరుదులున్నాయి. 'విశ్వ కవి', 'మహా కవి', 'ప్రజా కవి', 'కవి సామ్రాట్', 'కవి రత్న', 'కవి కోకిల', 'కవి రాజు' వగైరాలు. గతంలో అయితే, 'గండపెండేరాలు' తొడిగి, ఏనుగు మీద ఊరేగించడం కూడా చేసేవారు! ఈ బిరుదులూ, ప్రత్యేక గౌరవ పురస్కారాలూ, ఇవన్నీ మనుషుల మధ్య అసమానత్వానికి గుర్తులు. వీటిని ఇచ్చేవారూ, పులకించి పుచ్చుకునే వారూ, వారిని చూసి సమ్మోహితులయ్యేవారూ, 'మాకు రాలేదే' అని బెంగ పడేవారూ... అందరూ సమానత్వ భావనకి వ్యతిరేకులు, తెలిసిగానీ, తెలియక గానీ! ఇతర్లని పొగడ్డమూ, పొగిడించుకోవడమూ ఇష్టమైనవారు! అంటే, 'వ్యక్తి పూజ'కి అనుకూలురు! ఈ కీర్తి దాహానికి ('కీర్తి కండూతి' అని ఒక పరుషపదం కూడా ఉంది) లొంగిపోయే వారూ, ప్రోత్సహించేవారూ, బానిస యజమానులే కాదు, ఫ్యూడల్ చక్రవర్తులే కాదు, బూర్జువా నాయకులే కాదు, విప్లవ కమ్యూనిస్టులు కూడా! 'కామ్రేడ్ స్టాలిన్', 'కామ్రేడ్ మావో' ఈ విషయంలో, అందరినీ అధిగమించారు 'వ్యక్తి పూజ' చరిత్రలో! నిజానికి, సమానత్వ సిద్ధాంతమైన కమ్యూనిజం పూర్తిగా వంటబట్టిన వారెవ్వరూ, వ్యక్తి పూజని అంగీకరించరు. దానికి, శాస్త్రీయ కమ్యూనిజం సిద్ధాంతకర్తలైన, మార్క్సు, ఎంగెల్సుల్ని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చును.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
17 ఫిబ్రవరి 2025





# రూపాయల్లో వాణిజ్యానికి పలు దేశాల ఆసక్తి : పీయూష్ గోయల్



దిల్లీ: అనేక దేశాలు భారత్‌తో రూపాయల్లో వాణిజ్యం చేసేందుకు ఆసక్తిగా ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. బంగ్లాదేశ్, శ్రీలంక సహా గల్ఫ్ ప్రాంతంలోని దేశాలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. తద్వారా లావాదేవీల ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో ఇదొక మైలురాయిగా మారుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రూపాయల్లో వాణిజ్యం విషయమై భారత్‌తో ఇప్పటికే బంగ్లాదేశ్, శ్రీలంక చర్చలు జరుపుతున్నాయని గోయల్ వెల్లడించారు. కొన్ని గల్ఫ్ దేశాలు సైతం ఆ దిశగా ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు. సింగపూర్ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించిందని చెప్పారు. దీని ప్రయోజనాలు తెలియడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఆ తర్వాత అభివృద్ధి చెందిన దేశాలూ ముందుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశీయ కరెన్సీల్లో వ్యాపారం వల్ల ఉన్న ప్రయోజనాలు ఇతర దేశాలకు క్రమంగా తెలిసొస్తోందన్నారు. ఇతర కరెన్సీల్లో వాణిజ్యం వల్ల విదేశీ మారకానికి డిమాండ్ పెరుగుతుందని గోయల్ వివరించారు. తద్వారా డబ్బు మార్చుకోవడానికి అధికంగా వెచ్చించాల్సి వస్తుందన్నారు. ఇది లావాదేవీల ఖర్చును పెంచేస్తుందని చెప్పారు. పైగా డబ్బు మార్పిడికి సమయం పడుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం ఎంతో ఉపయోగకరమన్నారు. అయితే, దీని అమలు సమయంతో కూడుకున్న వ్యవహారమని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకుల స్థాయిలో వ్యవస్థను ఏర్పాటుచేయాల్సి ఉంటుందన్నారు. దాన్ని ఎగుమతి, దిగుమతిదారులు ఆమోదించి, అమలుచేయాలన్నారు. ఈనేపథ్యంలో రూపాయల్లో వాణిజ్యం ఒకసారి ప్రారంభమైతే.. అది వెంటనే ఊపందుకుంటుందని వివరించారు. ఇతర కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి స్థిరంగా ఉందని గోయల్ గుర్తుచేశారు. ఇది కూడా పలు దేశాల ఆసక్తికి కారణమని తెలిపారు. మరోవైపు డాలర్ల కొరత ఉన్న దేశాలకూ ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నేపాల్, భూటాన్ వంటి పొరుగు దేశాలతో భారత్ తొలుత రూపాయల్లో వ్యాపారాన్ని ప్రారంభించింది. రష్యాతోనూ ఆ దిశగా ఏర్పాట్లు చేసుకుంది. మన రూపాయిని శ్రీలంక తమ విదేశీ కరెన్సీ జాబితాలో చేర్చింది. భారత్ తొలుత ముడి చమురు కోసం యూఏఈకి రూపాయల్లో చెల్లింపులు చేసింది.

# బిజినెస్

## ఎయిర్‌టెల్‌లో 2 ప్రీపెయిడ్ ప్లాన్ల ధర పెంపు




ప్రముఖ దేశీయ టెలికాం సంస్థ భారత ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను పెంచింది. ఒక్కో యూజర్‌పై వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవటంలో భాగంగానే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రూ. 118, రూ. 289 ప్లాన్ల ధరలు ఇప్పుడు వరుసగా రూ. 129, రూ. 329కి చేరాయి. ఈ మేరకు ఎయిర్‌టెల్ వెబ్‌సైటు, మొబైల్ యాప్‌లో మార్పులు చేశారు. రూ. 129 ప్లాన్.. ఎయిర్‌టెల్ రూ. 129 ప్లాన్ ఓ డేటా వోచర్. 12 జీబీ డేటా లభిస్తుంది. దీని కాలపరిమితి బేస్ ప్లాన్ గడువుతో ముగుస్తుంది. కావాలంటే ఒక్క రోజులోనైనా ఈ డేటా మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇంతకు మించి ఈ ప్లాన్‌లో ఇతర ప్రయోజనాలేమీ లేవు. ధరలు పెంచటంతో ఒక్కో జీబీపై వెచ్చించే మొత్తం రూ. 9.83 నుంచి రూ. 10.75కు చేరింది. రూ. 329 ప్లాన్.. గతంలో ఈ ప్లాన్ ధర రూ. 289. దీని వ్యాలిడిటీ 35 రోజులు. 4జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాలింగ్, 300 ఎసెమ్మెస్‌లు వస్తాయి. ఎలాంటి అదనపు ఛార్జీ లేకుండానే అపోలో 24/7 సర్కిల్ సబ్‌స్క్రిప్షన్, ఉచిత హలోట్యూన్స్, వింక్ మ్యూజిక్ వంటి ఎయిర్‌టెల్ థ్యాంక్స్ ప్రయోజనాలు లభిస్తాయి. తాజా ధర సవరణతో ఒక్కో రోజు ఈ ప్లాన్‌పై వెచ్చించే మొత్తం రూ. 8.25 నుంచి రూ. 9.4కు చేరింది. డేటా విరివిగా అవసరం ఉండేవారికి ఈ ప్లాన్ సరిపోదు.

## సుప్రీం తీర్పు ఎఫెక్ట్.. ఎస్‌బీఐ షేర్ విలువ పతనం!

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి అదనపు సమయం ఇచ్చేది లేదని భారతీయ స్టేట్ బ్యాంకుకు సుప్రీం కోర్టు స్పష్టం చేయడం సదరు బ్యాంకు షేర్ల విక్రయాలపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి ఎస్‌బీఐ షేర్ల అమ్మకాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో షేర్ ధర మధ్యాహ్నం ఒంటిగంట వరకు 2శాతం క్షీణించింది. సోమవారం ఉదయం రూ. 788.5 ధరతో ప్రారంభమైన షేర్.. మధ్యాహ్నానికి రూ. 16 కోల్పోయింది. ప్రస్తుతం రూ. 772 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒకేరోజు ఈస్థాయిలో పడిపోవడం ఫిబ్రవరి 12 తర్వాత ఇదే తొలిసారి అని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించేందుకు ఎస్‌బీఐ అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చుతూ.. మార్చి 12లోగా విరాళాల వివరాలు ఎన్నికల సంఘానికి వెల్లడించాల్సిందేనని ఆదేశించింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా వెల్లడించాలని ఈసీని ఆదేశించింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరణకు గురికావడం షేర్ విలువపై ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది.




# ఆరోగ్యం- మహాభాగ్యం

## రోజంతా కాఫీ తాగితే గుండెకు ముప్పు..? శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారో తెలుసా..?



కాఫీ ప్రియులందరికీ ఇది నిజంగా మంచి వార్త. తాజాగా జరిగిన పరిశోధనల్లో కాఫీ తాగడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తుందని అలాగే దీర్ఘకాల జీవనాన్ని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఎంత కాఫీ తాగుతున్నామనే విషయం కన్నా దాన్ని ఎప్పుడు తాగుతున్నామనే అంశం మరింత ప్రాధాన్యతను కలిగి ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం కాఫీ తాగే అలవాటు ఉన్నవారికి గుండెజబ్బులతో మరణించే ముప్పు తక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. ఉదయాన్నే కాఫీ తీసుకునేవారికి మాత్రమే గుండె సంబంధిత వ్యాధుల ముప్పు 31 శాతం వరకు తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. అయితే రోజంతా అనేకసార్లు కాఫీ తాగేవారిలో ఇటువంటి ప్రయోజనాలు కనిపించలేదని అధ్యయనం స్పష్టం చేసింది. యూఎస్ నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే ద్వారా దాదాపు పదేళ్ల పాటు 40,725 మంది ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించి కాఫీ తాగడం ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని అంచనా వేశారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలతో పాటు మరణానికి దారితీసే ఇతర కారణాలను పరిశీలించారు. అధ్యయనంలో మధ్యాహ్నం లేదా సాయంత్రం కాఫీ తీసుకోవడం జీవ గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) భంగం చేసే అవకాశముందని.. దీనివల్ల మెలటోనిన్ వంటి హార్మోన్ల స్థాయిలు మారిపోతాయని వెల్లడించారు. ఇది రక్తపోటును పెంచడం, గుండె సంబంధిత సమస్యలు, శరీరంలో వాపు ఏర్పడేలా చేయడం వంటి ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి కాఫీ తాగే అలవాటు ఉన్నవారు దాన్ని ఉదయాన్నే తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. రోజంతా అనేకసార్లు కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని చెప్పలేమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే, కాఫీని మితంగా తీసుకోవడం, ముఖ్యంగా ఉదయం పూటే తాగే అలవాటు చేసుకోవడం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

## గుండెపోటుకు దివ్యౌషధం ఈ చిన్ని విత్తనాలు..!



ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రైఫ్రూట్స్ అంటే బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పిస్తాపప్పులు మాత్రమే అని అనుకుంటే పొరపాటే కానీ కాలం గడిచేకొద్దీ, అనేక కొత్త రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్ మార్కెట్లో అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు, మరో కొత్త రకం విత్తనం ఆ జాబితాలో చేరింది. అవి జనపనార విత్తనాలు. జనపనార గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, సల్ఫర్, ఇనుము, జింక్, సోడియం, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే, సీజనల్ వ్యాధులు దాడి చేయవు. ఈ విత్తనాలను తినడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా జనపనార గింజలు తినడం వల్ల కీళ్ల నొప్పులను నివారించవచ్చు.


## ఒక చెంచా మునగాకు పొడితో ఇన్ని లాభాలా..

ఖరీదైన డైట్ లు, ప్రొటీన్ షేక్ లు, డ్రైఫ్రూట్స్ తీసుకోలేకపోయినా పరవాలేదు. మీ శరీరాన్ని పవర్ హౌస్ లా మార్చుకునేందుకు మీ ఆర్థిక స్థితి ఏమాత్రం అడ్డంకి కాదు. అలాంటి ఓ సూపర్ ఫుడ్ గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఒకే ఒక్క చెంచా మునగాకు పొడి మీ శరీరంలో అద్భుతాలు చేయగలదని మీకు తెలుసా?.. దీని ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. మునగాకు పొడిని మొరింగా పౌడర్ అని కూడా పిలుస్తారు. మునగ చెట్టు ఆకు నుంచి ఆకులను సేకరించి ఎండబెట్టి పొడిగా మారుస్తారు. దీనిని వివిధ ఆహారాలు, ఔషధాలు, జుట్టు, చర్మ సంరక్షణ ప్రొడక్ట్స్ లోనూ ఉపయోగిస్తారు. దీనిని రోజూ మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. విటమిన్లు ఎ, సి, బి-కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం, రాగి, ఫోలిక్ ఆమ్లం, పిరిడాక్సిన్, నికోటినిక్ ఆమ్లం వంటి పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి. మీకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే.. రక్తపోటును, మధుమేహాన్ని కంట్రోల్ చేస్తుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఎముకలను, దంతాలను బలంగా మార్చుతుంది. హార్మోన్ అసమతుల్యత ఉన్నవారిలో వీటిని బ్యాలన్స్ చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.

గుండె సంబంధిత అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. జుట్టు రాలడం, ఉబ్బసం, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి బయటపడేస్తుంది. ఃనగాకు కారంతో ఓ ముద్ద.. మునగాకు పొడిని రోజూ ఆహారంలో తీసుకోవచ్చు. కొందరు దీనితో కారం పొడి తయారు చేస్తుంటారు. మొదటి ముద్దలో ఒక చెంచా కారం పొడి వేసుకుని తినడం వల్ల బాడీ తొందరగా వీటిలోని పోషకాలను గ్రహిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది రామబాణంలో పనిచేస్తుంది. డీటాక్సిఫికేషన్ డ్రింక్ లా.. మునగాకు పొడితో తయారు చేసే టీని మొరింగా టీగా మార్కెట్లో అమ్ముతుంటారు. బాడీని డీటాక్సిఫై చేసుకునేందుకు ఇది బాగా పనిచేస్తుంది. వేడి నీటిలో చెంచా పొడిని వేసుకుని టీలా తయారు చేసుకోవాలి. అవసరమైతే నిమ్మచెక్క పిండుకోవాలి. ఇధి టాక్సిన్స్ ను బయటకు తోస్తుంది. తినగానే పొట్ట ఉబ్బినట్టుగా ఉన్నా, లివర్ సమస్యలు ఉన్నా ఈ టీ మంచి రెమిడీ. దీనిని కాస్త చల్లార్చి తేనె కూడా కలుపుకుంటే ఇంకా రుచిగా ఉంటుంది. మునగాకు నూనెతో ఎన్నో లాభాలు.. మీ చర్మ సమస్యలను చిటికెలో దూరం చేసే శక్తి మునగాకుకు ఉంది. దీనిని నూనెలా తయారు చేసుకుని చర్మానికి రాసుకోవచ్చు. ఇందులో ఉండే విటమిన్ ఎ, సి, ఇ వంటివి వయసును తగ్గించి మచ్చలు, ముడతలను కనపడకుండ చేస్తాయి. రోజూ కొనని చుక్కల మొరింగా నూనెను ముఖం, చేతులు, ఇతర భాగాలకు పట్టించుకోవాలి. ఇది చర్మంలోని ఇన్ ఫ్లమేషన్ ను కూడా తగ్గిస్తుంది. సప్లిమెంట్స్ రూపంలోనూ.. మునగాకు పొడిని నేరుగా తీసుకునేందుకు ఇష్టపడని వారు వీటిని ట్యాబ్లెట్స్ రూపంలో తీసుకోవచ్చు. ఇవి మీ ఎనర్జీ లెవెల్స్ ను చక్కగా మెయింటైన్ చేస్తుంది.



# ఎట్టకేలకు యుద్ధభూమిలోకి పవన్!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఈ మధ్య కాలంలో యమ జోరుగా సినిమాలు చేస్తోన్నాడు. ఇలా ఇప్పటికే చాలా చిత్రాలను లైన్లో పెట్టుకుని.. వాటిని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నాడు. ప్రస్తుతం అతడు నటిస్తోన్న చిత్రాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. కొత్త కొత్త ప్రాజెక్టులు రావడంతో పవన్ కల్యాణ్ చాలా ఏళ్ల క్రితమే మొదలు పెట్టిన ఈ చిత్రం చాలా ఆలస్యం అవుతోంది.క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పవన్ కల్యాణ్ నటిస్తోన్న 'హరిహర వీరమల్లు' సినిమాను 'భీమ్లా నాయక్' కంటే ముందే అనౌన్స్ చేశారు. అంతేకాదు ఆ వెంటనే రెగ్యూలర్ షూటింగ్ను కూడా మొదలు పెట్టారు. కానీ మధ్యలో కరోనా లాక్డౌన్ రావడం కొత్త ప్రాజెక్టులకు పవన్ ప్రాధాన్య ఇవ్వడం వంటి కారణాలతో ఈ సినిమా షూటింగ్ సజావుగా సాగడం లేదని తెలిసిందే.మొగల్ చక్రవర్తుల కాలం నాటి కథతో రూపొందుతోన్న 'హరిహర వీరమల్లు' మూవీ షూటింగ్ లేట్ అవడం వల్ల ఈ సినిమా విడుదల కూడా పలుమార్లు వాయిదా పడింది. దీంతో అసలు ఈ మూవీ ఇప్పట్లో పూర్తవడం కష్టం అని అంతా అనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చిత్రం షూటింగ్లో పవన్ కల్యాణ్ పాల్గొనబోతున్నాడని తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది.ఫిలిం నగర్ సమాచారం ప్రకారం.. జూన్ మొదటి వారంలో హైదరాబాద్లోని ఓ ఫేమస్ స్టూడియోలో వేసిన సెట్లో 'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ను మొదలు పెట్టబోతున్నారట. ఇందులో పవన్ కల్యాణ్పై కొన్ని యాక్షన్ సీక్వెన్స్లను షూట్ చేయబోతున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ దాదాపు పది రోజులకు పైగానే జరుగుతుందనే టాక్ వినిపిస్తోంది.ఇదిలా ఉండగా.. 'హరిహర వీరమల్లు' మూవీలో పవన్ కల్యాణ్ సరసన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హీరోయిన్గా నటిస్తోంది. అలాగే నిధి అగర్వాల్ కీలక పాత్రను చేస్తోంది. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతం ఇస్తున్నారు. ఇందులో ఎంతో మంది బాలీవుడ్ ప్రముఖులు నటిస్తున్నారు. ఇక ఈ సినిమాను మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్పై ఏఎమ్ రత్నం భారీ బడ్జెట్తో నిర్మిస్తున్నారు.

# చీరలో చూసి వాళ్లు వెక్కిరించేవాళ్లు: విశ్వక్ సేన్




టాలీవుడ్ లో టాలెంటెడ్ హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. తను హీరోగా నటించిన లైలా సినిమా మరో రెండ్రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన విశ్వక్, లైలా గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు.ఆర్టిస్ట్ గా ప్రతీ నటుడికీ కొన్ని పాత్రలు చేయాలనుంటుందని, ఆడియన్స్ కొత్త కథలను, కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తున్నారని, దానికి తోడు ఈ జానర్ లో సినిమా వచ్చి 20 ఏళ్లు దాటిపోతుందని ఈ జనరేషన్ లో ఓ హీరో లేడీ గెటప్ వేయడం జరగలేదని, ఆ లోటును తీర్చడానికే లైలా సినిమా చేశానని విశ్వక్ తెలిపాడు.లేడీ గెటప్ లోకి మారడానికి రోజూ రెండున్నర గంటల టైమ్ పట్టేదని, తన టీమ్ నుంచి మేకప్ ఆర్టిస్ట్ వరకు ఎవరూ ఈ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని, అందుకే లైలా పాత్ర చాలా నేచురల్ గా వచ్చిందని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లో చీర కట్టుకుని, హై హీల్స్ వేసుకుని యాక్షన్ సీన్స్ చేయడం చాలా కష్టమనిపించిందని విశ్వక్ చెప్పాడు.సినిమాలో లైలా పాత్ర ఎక్కువ హైలైట్ అయినప్పటికీ రెండో క్యారెక్టర్ అయిన సోనూ మోడల్ అందరినీ ఎంటర్టైన్ చేస్తుందని, ఫస్టాఫ్ లో సోనూ మోడల్ లైఫ్ స్టైల్ ను చాలా మంది ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. లైలా గెటప్ ను తన ఇంట్లో వాళ్లు చూసి తెగ నవ్వుతూ వెక్కిరించే వాళ్లని, తన అత్త, అమ్మ చీరలు మ్యాచింగ్ చీరలు కట్టుకుని వచ్చి మరీ ఏడిపించేవారని విశ్వక్ అన్నాడు.తాను ఏ కథ వినేటప్పుడైనా సీరియస్ మోడ్ లో వింటానని, కానీ ఈ కథ విన్నంతసేపూ నవ్వుకుంటూనే ఉన్నానని చెప్పిన విశ్వక్, ఆ ఎంటర్టైన్మెంట్ ను ఆడియన్స్ కు కూడా అందించాలనే ఈ కథను ఓకే చేసినట్టు తెలిపాడు. లైలా పాత్ర తన కెరీర్లోనే గుర్తుండిపోయే సినిమా అవుతుందని విశ్వక్ ఈ సందర్భంగా చెప్పాడు.లైలా గెటప్ మళ్లీ వెయ్యాలనిపిస్తుందని, సినిమాలో సీక్వెల్ కు సంబంధించిన మంచి క్లిఫ్ హ్యాంగ్ సీన్ ఉందని, సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తే సెకండ్ వీక్ లో దాన్ని యాడ్ చేస్తామని చెప్పాడు విశ్వక్. లైలా క్యారెక్టర్ ను తాను చేయగలనని నిర్మాత సాహు ఎంతో నమ్మాడని, బడ్జెట్ గురించి ఏ విషయంలో రాజీ పడకుండా ఖర్చు పెట్టాడని, ఫ్యూచర్ లో కూడా తమ జర్నీ ఇలాగే కొనసాగుతుందని విశ్వక్ చెప్పాడు.



# సమంత ఏం చేసినా అదో న్యూసే..!

స్టార్ హీరోయిన్ సమంత ఏం చేసినా సరే మీడియా దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం అలవాటుగా మారింది. అక్కినేని ఫ్యామిలీతో దూరమైన దగ్గర నుంచి ఆమె మీద మీడియా స్పెషల్ ఫోకస్ చేస్తుంది. ఇక ఈమధ్య తనకు వచ్చిన మయోసైటిస్ వ్యాధి గురించి ఆమె పొందుతున్న ట్రీట్ మెంట్ గురించి కూడా సమంత మీద రకరకాల వార్తలు రాశారు. అయితే వాటినన్నిటినీ జస్ట్ సింపుల్ గా తన స్మైల్ తో ఆన్సర్ ఇచ్చింది సమంత. తన మీద ఎన్ని వార్తలు రాసినా తనకు ఏమీ జరగదని సమంత స్ట్రాంగ్ గా ఉంటుంది.ఇక లేటెస్ట్ గా సమంత బాలీవుడ్ హీరోతో ఓ రేంజ్ లో ఇంటిమేట్ సీన్స్ చేస్తుందని న్యూస్ వైరల్ గా మారింది. సమంత ప్రస్తుతం హిందీలో సిటాడెల్ వెబ్ సీరీస్ చేస్తుంది. ఆ సీరీస్ లో సమంత హీరో వరుణ్ ధావన్ తో రొమాన్స్ కు రెడీ చెప్పిందట. హాలీవుడ్ సిటాడెల్ సీరీస్ కు రీమేక్ గా వస్తుండగా అక్కడ ప్రియాంక చోప్రా ఓ రేంజ్ లో హద్దులు దాటేసింది. అఫ్కోర్స్ అమ్మడు అలా రెచ్చిపోవడం కొత్తేమి కాదు. కానీ సమంత అలా చేస్తుందా అన్న డౌట్ ఉంది.బాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం సమంత సిటాడెల్ కోసం ఇంటిమేట్ సీన్స్ కు రెడీ అన్నట్టు రాసుకొచ్చింది. హీరోయిన్ గా తను ఏం చేయాలి ఏం చేయకూడదు అన్నది సమంతకు ఉంటుంది. మరి ఆమె చేస్తున్న పాత్రల మీద మీడియా ఆసక్తి ఏంటో అర్థం కాదు. అయితే తనపై ఇలాంటి వార్తలు రావడం కొత్తేమి కాదని మెంటల్ గా ఫిక్స్ అయిన సమంత తనపై ఎలాంటి న్యూస్ వచ్చినా లైట్ తీసుకుంటుంది.తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేస్తున్న సమంత ఆ సినిమా తర్వాత మరో స్టార్ సినిమా కోసం డిస్కషన్ లో ఉందని తెలుస్తుంది. సమంత చేస్తున్న ఈ సినిమాల పట్ల మీడియా అత్యుత్సాహం ఆమె కెరీర్ కు హెల్ప్ అవుతుందనే చెప్పొచ్చు.

# టీజర్.. తగలబెట్టేసేలా విజయ్ కింగ్డమ్



ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్స్ట్ రానున్న పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్డ్రాప్లో, యాక్షన్ థ్రిల్లర్గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంట్షన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్ను మరో లెవెల్కి తీసుకెళ్లాయి. టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్డమ్ థియేటర్లలో గ్రాండ్గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది. ప్రేక్షకులు కూడా ఈ టీజర్ని అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు.



# తండేల్ బాక్సాఫీస్ జాతర..

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ సినిమా అంచనాలను మించి భారీ కలెక్షన్స్ అందుకుంటోంది. చందు మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా నిజజీవితంలోని సంఘటనల ఆధారంగా రూపొందడం విశేషం. అల్లు అరవింద్ సమర్పణలో వచ్చిన ఈ సినిమా నాగ చైతన్య కెరీర్లోనే హైయెస్ట్ బడ్జెట్ సినిమాగా నిలిచింది. విడుదలకు ముందే విడుదలైన పాటలు, ట్రైలర్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. బుజ్జి తల్లి, హైలెస్సా పాటలు ఇప్పటికే సెన్సేషన్ అయ్యాయి. వీటి ద్వారా సినిమా ఓవర్సీస్ మార్కెట్లోనూ బాగా కనెక్ట్ అయింది.సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే మంచి టాక్ను సొంతం చేసుకుంది. నాగ చైతన్య కెరీర్లోనే బెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజే రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్తో పాటు సినీ విశ్లేషకులు కూడా సినిమాపై ప్రశంసలు కురిపించారు. నాగ చైతన్య నటన, సాయి పల్లవి పెర్ఫార్మెన్స్, చందు మొండేటి టేకింగ్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఈ నాలుగు సినిమాను మరింతగా ఎలివేట్ చేశాయి. ఫ్యామిలీ, యూత్, మాస్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా సినిమా అన్ని కోణాల్లో హిట్ ఫార్ములాను ఫాలో అయింది.వసూళ్ల పరంగా చూస్తే తండేల్ కేవలం ఓపెనింగ్స్తోనే కాదు, నాలుగు రోజులుగా స్టడీగా గ్రోత్ కొనసాగిస్తూ భారీ కలెక్షన్లను సాధిస్తోంది. మొదటి రోజు 21.27 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, రెండో రోజు 41.20 కోట్ల మార్క్ను అందుకుంది. ఇక మూడు రోజులకు గాను 62.37 కోట్లు క్రాస్ చేయడం విశేషం. వీకెండ్లో అద్భుతమైన పెర్ఫార్మెన్స్తో నాలుగో రోజు 73.20 కోట్లు వరల్డ్వైడ్గా సాధించింది.తాజాగా ఐదో రోజు తండేల్ లెక్క 80.12 కోట్లకు చేరడం విశేషం. వీకెండ్ తర్వాత కూడా స్టడీగా వసూళు నమోదవుతున్నాయి. వీక్డేస్లో సినిమా డౌన్ అవుతుందనే అనుకున్నారు కానీ, మంగళవారం కూడా భారీగా టిక్కెట్లు అమ్ముడుపోవడం విశేషం.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986